పేదింటి ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరులో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు, సెప్టెంబర్ 23 : పేదింటి ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 39మందికి కల్యాణలక్ష్మి, ముగ్గురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మానాయికుంట నుంచి చౌళ్లరామారం జాతీయ రహదారి వరకు డబుల్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయన్నారు. ధర్మారం గ్రామ చెరువు నిర్మాణం చేయనున్న బునాదిగాని కాల్వకు రూ.269 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ప్రజలు, రైతులు సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకునే విధంగా కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అడ్డగూడూరులో ఐటీఐ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాసీల్దార్ శేషగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరయ్య, సింగిల్‌విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, ఎంపీఓ ప్రేమలత, ఏఓ పాండురంగాచారి, ఏడీఈ బాలూనాయక్ పాల్గొన్నారు.

జంగయ్య కుటుంబానికి పరామర్శ

మోత్కూరు : ఇటీవల మృతిచెందిన మున్సిపాలిటీలోని పద్మశాలీ కాలనీకి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు బండారు జంగయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే మందుల సామేల్ నివాళి అర్పించారు. సోమవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితా లక్ష్మీనర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, నాయకులు సోమిరెడ్డి, సత్యనారాయణ, కన్నయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

● మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్, సెప్టెంబర్ 23 : నాణ్యమైన, భద్రతతో కూడిన విద్యుత్ అందించడమే తన లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ పనుల కోసం మంజూరైన రూ.57కోట్ల నిధులపై ఉన్నతాధికారులతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల జాబితాను రూపొందించాలన్నారు. వాటికి ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించాలని సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడా లోఓల్టేజీ సమస్య లేకుండా చూడాలన్నారు. ఏ ఒక్కరి ప్రాణం పోకుండా భద్రతతో కూడిన నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. విడుతల వారీగా మరిన్ని నిధులు తీసుకొచ్చి విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తానని తెలిపారు. సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ సుధీర్ కుమార్, డీఈ విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల పరామర్శ

మల్లారెడ్డి పార్థివదేహానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

బీబీనగర్, సెప్టెంబర్ 23 : మండలంలోని గొల్లగూడెం గ్రామ మాజీ సర్పంచ్ జిల్లా మల్లారెడ్డి అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మల్లారెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నివాళి అర్పించిన వారిలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, నాయకులు జైపాల్‌రెడ్డి, లింగయ్య గౌడ్, అంజయ్య గౌడ్, పాండు, సతీశ్ గౌడ్, మాజీ సర్పంచులు ఉన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి : సీపీఎం

సమావేశంలో మాట్లాడుతున్న ఆశయ్య

రామన్నపేట, సెప్టెంబర్ 23 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య అన్నారు. మండలంలోని నీర్నెముల గ్రామంలో సోమవారం జరిగిన సీపీఎం 12వ గ్రామ మహాసభలో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం కావస్తున్నా హామీలు అలాగే ఉన్నాయన్నారు. ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజలను చైతన్యవంతం చేసి పోరాడాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నాగటి అంజయ్య, సహాయ కార్యదర్శిగా బోయిని రామచంద్రం ఎన్నికయ్యారు. సమావేశంలో నాయకులు మేక అశోక్‌రెడ్డి, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, ఆనంద్, ఉపేందర్, జగన్‌మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలి : మున్సిపల్ చైర్మన్

ప్రజలకు మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 23 : పట్టణంలోని ప్రతి ఇంటి ఆవరణలోని ఖాళీ స్థలంలో బాధ్యతాయుతంగా మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. వన మహోత్సవంలో భాగంగా పట్టణంలోని 16, 17వ వార్డుల్లో సోమవారం ఇంటింటికీ పూల మొక్కలు, దానిమ్మ, ఉసిరి, మందార, జామ, నిమ్మ, వంటి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ 6 మొక్కల చొప్పున పంపిణీ చేస్తామని, నాటిన మొక్కలను సంరక్షించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కౌన్సిలర్ కడారి ఉమాదేవి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధే ధ్యేయం : మున్సిపల్ చైర్మన్ రాజు

నీనీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, సెప్టెంబర్ 23 : చౌటుప్పల్ పట్టణాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని బస్టాండ్ పక్కన నీనీ రోడ్డు పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డుల్లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తేవాలన్నారు. వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, మొగుదాల రమేశ్‌గౌడ్, బడుగు నర్సింహ, జెల్ల నర్సింహ, రమేశ్, బ్రహ్మచారి పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహుల తిరుకల్యాణోత్సవం

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 23 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం అత్యంత వైభవంగా సాగింది. సోమవారం ఉదయం వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి గజ వాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవను జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణతంతు చేపట్టారు. లక్ష్మీసమేతుడైన నారసింహుడిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా నిత్య తిరుకల్యాణ తంతును జరిపారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయం ముఖ మండపంలో స్వామివారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులతో సువర్ణపుష్పార్చన జరిపించారు. బంగారు పుష్పాలతో దేవేరులకు అర్చన చేశారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి సేవ, దర్బార్‌సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. పాతగుట్టలో స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. అనుబంధ రామలింగేశ్వర స్వామి ప్రధానాలయంలో పరమశివుడు, స్ఫటిక లింగేశ్వరుడికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం అత్యంత వైభవంగా సాగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 7వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.28,62,176 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

స్ఫటిక లింగేశ్వరుడికి రుద్రాభిషేకం చేస్తున్న పురోహితుడు

అతివేగం వద్దన్నందుకు కత్తితో దాడి

● ముగ్గురికి గాయాలు.. స్థానికుల దాడిలో మరో ఇద్దరు యువకులకు..

చౌటుప్పల్, సెప్టెంబర్ 23 : పట్టణంలో అతివేగం వద్దన్నందుకు కారులో ప్రయాణిస్తున్న యువకులు కత్తితో దాడి చేశారు. దీంతో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు, బాధితుల వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌కు చెందిన మీరాజ్, ఫరీద్, ఖాజా, షారుఖ్, అమీన్, చౌటుప్పల్‌లో నివాసం ఉంటున్న నూమన్ సోమవారం రాత్రి కారులో అతివేగంతో అటూ ఇటూ వెళ్తున్నారు. దానిని చూసిన 9వ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందు భర్త, సీపీఎం నాయకుడు అరుణ్‌కుమార్ నెమ్మదిగా వెళ్లాలని వారిని మందలించాడు. దాంతో యువకులు కిందికి దిగి కత్తితో దాడికి పాల్పడ్డారు. అడ్డగించిన మరో ఇద్దరు సుర్కంటి బాలకృష్ణారెడ్డి, సుర్వి సుధీర్‌పైనా దాడి చేశారు. గమనించిన స్థానికులు యువకులపై తిరుగబడడంతో ఇద్దరు గాయాలపాలయ్యారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తీసుకెళ్లారు. దాడికి పాల్పడిన వారిలో ఇద్దరిని పోలీసులు ఆదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. సీఐ మన్మథకుమార్, ఎస్ఐ యాదగిరి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యను సద్దుమణిగించారు.

యువకుడు అదృశ్యం

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 23 : పట్టణంలోని తాతానగర్‌కు చెందిన ముదిగొండ రాజ్‌కమల్ అదృశ్యమయ్యాడు. రాజ్‌కమల్ పట్టణంలోని ఎలక్ట్రికల్ షాపులో పనిచేస్తున్నాడు. ఆదివారం కమల్ నాయినమ్మ పిండ ప్రదానంలో పాల్గొని ఇంటికి వచ్చాడు. అదే రోజు రాత్రి తన బుల్లెట్ బైక్ తీసుకుని ఇంట్లో నుంచి వెళ్లాడు. కాలనీలో ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. చెరువు వద్దకు వెళ్లి చూడగా బైక్ తాళం చెవితోపాటు ఫోన్ దొరికాయని యువకుడి తల్లి గౌతమి తెలిపింది. తన గురించి తెలుసుకోవద్దని తన కూతురు నీరజకు ఫోన్ చేసి చెప్పినట్లు ఆమె తెలిపింది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు. రాజ్‌కమల్ ఇంట్లో నుంచి వెళ్లినప్పుడు స్కై బ్లూ షర్టు, బ్లూ ప్యాంట్ ధరించి ఉన్నాడని, అతని వయస్సు 23 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. ఆచూకీ తెలిసినవారు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 23 : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన గీత కార్మికుడు పెట్టగళ్ల చిన్న జంగయ్య సోమవారం పని నిమిత్తం హైదరాబాద్‌కు బైక్‌పై వెళ్తుండగా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం వద్ద 65వ జాతీయ రహదారిపై వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో జంగయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.యాదగిరి తెలిపారు.

హెచ్ఐవీపై అవగాహన పెంచుకోవాలి

మోత్కూరు, సెప్టెంబర్ 23 : హెచ్ఐవీపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని మండలంలోని పాటిమట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య అన్నారు. పాఠశాల విద్యార్థులకు వైజీఆర్ కేర్ అండ్ డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఎయిడ్స్ బాధితుల పట్ల ప్రేమాభిమానంతో మెలగాలని, వారితో స్నేహం చేసినంత మాత్రాన వ్యాధి సంక్రమించదని అన్నారు. కూరెళ్ల కృష్ణ, ఉపాధ్యాయులు లింగమల్లు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డిప్యూటేషన్‌పై పంపవద్దని వినతి

రామన్నపేట, సెప్టెంబర్ 23 : మండలంలోని నీర్నెముల పాఠశాల ఉపాధ్యాయులను వర్క్ అడ్జస్ట్‌మెంట్‌లో భాగంగా డిప్యూటేషన్‌పై ఇతర పాఠశాలలకు పంపవద్దని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ సునీత కోరారు. సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఎమ్మార్సీ కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఇద్దరు ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపితే మిగిలిన నలుగురు ఉపాధ్యాయులతో ఏడు తరగతులకు నాణ్యమైన బోధన ఎలా అందుతుందని ఆమె ప్రశ్నించారు.

చేనేత కుటుంబానికి పద్మశాలీల సాయం

మోత్కూరు, సెప్టెంబర్ 23 : మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలీ కాలనీకి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు బండారు జంగయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. ఇల్లు కూడా లేని జంగయ్య కుటుంబానికి పద్మశాలీలు సేకరించిన రూ.24వేలను సోమవారం అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని తెలిపారు. పద్మశాలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య, పట్టణ అధ్యక్షుడు పోచం భిక్షపతి, నాయకులు జిల్లా రవీందర్, ప్రసాద్, రాములు, నర్సయ్య, రమేశ్, నారాయణ, సంజీవ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని బండసోమారం గ్రామానికి చెందిన నల్లమాసు మహేందర్ (36) అకస్మాత్తుగా మృతిచెందాడు. ఆయన కుటుంబ సభ్యులకు పీఏసీఎస్ చందుపట్ల బ్యాంకు సంఘం సభ్యుల డివిడెండ్ నిధి నుంచి రూ.30వేల ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. సంఘం పరిధిలోని రైతుల సంక్షేమానికి బ్యాంకు నిరంతరం పాటుపడుతుందని సిబ్బంది పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, సంఘం సభ్యులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ : డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

పీఏసీఎస్ అర్ధ వార్షిక మహాసభలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 23 : అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ అయ్యేవరకు పూర్తి బాధ్యత తీసుకుంటానని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్ధ వార్షిక మహాసభకు సోమవారం ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రతి మండలానికి నోడల్ ఆఫీసర్‌ను నియమించి రుణమాఫీకి చర్యలు చేపడుతుందన్నారు. రైతులకు కొత్త రుణాల కోసం సంఘానికి రూ.50 లక్షలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. సొసైటీ సర్వీస్ కమిషన్‌కు రావలసిన 2.80 కోట్ల రూపాయలను వెంటనే అకౌంట్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. రైతు భరోసా నిధులను దసరా వరకు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలులో డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవద్దని, అలా చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఏండ్ల తరబడిగా కొనసాగుతున్న పాత సిబ్బందిని బదిలీ చేసి త్వరలోనే కొత్త సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. మార్కెట్ కోసం ప్రభుత్వ స్థలాన్ని సేకరించేందుకు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. పీఏసీఎస్ చైర్మన్ కందాల భూపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి, వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

జీఓ 25 నిబంధనలు మార్చి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి

● టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య

సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య

బీబీనగర్, సెప్టెంబర్ 23 : రేషనలైజేషన్ జీఓ 25 నిబంధనలను మార్చాలని, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశాస్త్రీయమైన జీఓ 25 అమలు చేయాలని పాఠశాల విద్యా సంచాలకులు కలెక్టర్లను ఆదేశించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 60మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైన విషయమని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీల్లో నిబంధనలను అమలు చేయకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులుండేలా, 40 మంది విద్యార్థుల వరకు ఇద్దరు, 60 మంది వరకు ముగ్గురు, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒకరు చొప్పున ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. ఉన్నత పాఠశాలల్లో ప్రతి 25మంది విద్యార్థులను ఒక సెక్షన్‌గా పరిగణించి జీఓ 25ను సవరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ ద్వారా బదిలీ అయిన ఎస్‌జీటీలను రిలీవ్ చేయాలన్నారు. సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.సుధర్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బి.నర్సిరెడ్డి, నాయకులు వి.రమేశ్, యశోధర, సీహెచ్.ప్రకాశ్, రాజు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

భువనగిరి అర్బన్ : డీసీపీ రాజేశ్‌చంద్రకు వినతి పత్రం ఇస్తున్న దళిత సంఘాల నాయకులు

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 23 : రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు కోరారు. సోమవారం డీసీపీ రాజేశ్‌చంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూదాన్ పోచంపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేసి కుడి చెయ్యి తొలగించారన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దుండగులను గుర్తించి అరెస్ట్ చేయాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బట్టు రామచంద్రయ్య, బర్రె జహంగీర్, సురపంగ శివలింగం, ఇటుకల దేవేందర్ మాదిగ, కొల్లూరి హరీశ్, కర్రల శ్రీనివాస్, నాగారం శంకర్, రామకృష్ణ మాదిగ, శంకర్, స్వామి, అమరేందర్, భిక్షపతి, మహేశ్, రమేశ్ పాల్గొన్నారు.

పోచంపల్లిలో రిలే నిరాహార దీక్షలు

భూదాన్ పోచంపల్లి : అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర అధ్యక్షుడు నల్ల లక్ష్మణ్‌మాదిగ డిమాండ్ చేశారు. మండలంలోని భీమనపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రిలే దీక్షలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మీసాల గణేశ్, నాయకులు చంటి, ప్రశాంత్, తరుణ్, రాకేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నూతన విద్యా విధానం అమలు చేయొద్దు : ఎస్ఎఫ్ఐ

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 23 : రాష్ట్రంలో నూతన విద్యా విధానం అమలు చేసే ఆలోచనను కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. పట్టణంలోని సుందరయ్య భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందన్నారు. సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలు సమస్యల వలయంలో పడుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై నిర్దిష్టంగా సమీక్ష చేయకపోవడంతో విద్యార్థుల సమస్యలు పెరుగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం అమలు చేస్తే విద్య ప్రైవేటుపరం అవుతుందని, ఫీజులు పెరిగి ప్రభుత్వ విద్య నిర్లక్ష్యమై కార్పొరేట్ శక్తులు విద్యారంగంలోకి వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేయడమే నూతన విద్యా విధానం లక్ష్యమని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు జగన్, నాగరాజు, కార్తీక్, భవాని, శంకర్ పాల్గొన్నారు.

కొయ్యలగూడేన్ని సందర్శించిన విద్యార్థులు

విద్యార్థులకు వివరిస్తున్న ఫ్యాకల్టీ ఉపాధ్యాయుడు

చౌటుప్పల్ రూరల్, సెప్టెంబర్ 23 : మండలంలోని కొయ్యలగూడెం గ్రామాన్ని మహాత్మా జ్యోతిబా పూలే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూషనల్ సొసైటీకి చెందిన ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థులు, బ్రిటన్ దేశస్తులు సోమవారం సందర్శించారు. వారికి నేచురల్ రంగులతో తయారు చేస్తున్న టై అండ్ డై వస్త్రాల తయారీ గురించి గ్రామ చేనేత కార్మికుడు కర్నాటి శంకర్ వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

రైతులందరికీ రుణమాఫీ చేసేవరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టం

● డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 23 : అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేసేవరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీల అమలులో రేవంత్‌ర